తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
03 ఏప్రిల్ 2026
పేజీలు : 8




# ప్రజల చెంతకే పాలన: 23వ వార్డు ప్రగతికి ప్రణాళిక సిద్ధం

### ఘనంగా 23వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ

### అభివృద్ధి - సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్





**భువనగిరి టౌన్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాట్లాడుతూ, ప్రజల చెంతకే పాలనను తీసుకెళ్లడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వార్డుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే ముఖ్య ఉద్దేశంగా ఈ వార్డు సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 23వ వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడడంతో పాటు అభివృద్ధి పథకాలను వేగవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు, రేషన్ కార్డుల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లను తప్ప, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో కొత్తగా ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రూ.500 గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జూన్ 2వ తేదీ లోపు పెన్షన్లు, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సదుపాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వార్డులోని ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ ప్రత్యేక అధికారి షాబాజ్, సూపర్‌వైజర్ మోహన్ నాయక్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ జాఫర్ అలీ, ఎలక్ట్రిసిటీ ఏఈ సాయి కృష్ణ, వార్డు సభ్యులు బండార్ రవి వర్ధన్, నక్కల ఆదినారాయణ, కొలుపుల శ్రీనివాస్, గోపే బాబు, బర్రె నరేందర్, కడారి అనిల్, గాయపాక స్వామి (ఆర్టీసీ), బర్రె క్రాంతి, గాయపాక వెంకటేష్ (సచిన్), మహిళా సంఘం నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకే గ్రామ సభ

### ○ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి - ఐటిడిఏ పీఓ

### ○అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు..







**మణుగూరు, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి అవగాహన కల్పించే వేదికగా ఈ గ్రామసభలు ఉపయోగపడతాయని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్య చరణలో బాగంగా గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముఖ్యంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, చేయూత పింఛన్లు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను పట్టణ, వార్డు స్థాయిలో విస్తృతంగా వివరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అల్పాహారం వంటి కొత్త పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీరు, వైద్య సేవలను మెరుగుపరచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో వచ్చే వరద సమస్యలను గుర్తించి వేసవిలో పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్యం వీధిలైట్లు అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ప్రగతిని ప్రజలకు చేరువ చేయడం లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా పట్టణంలో వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పనిచేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్షేత్రస్థాయిలో పథకాల అమల్లో పారదర్శకంగా పట్టణ వార్డులలో సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

**సంక్షేమ పథకాలు ఎంతో లబ్ధి:**
ఏదైనా జబ్బు చేస్తే దూర ప్రాంతాలకు వెళ్లాలన్న ఉచిత బస్సు ఎంతో ఉపయోగపడింది. అలాగే గతంలో రేషన్ బియ్యం తినలేకపోయాం సన్నబియ్యంతో కుటుంబమంతా కడుపునిండా భోజనం చేస్తున్నాం కరెంటు బిల్లు కట్టడానికి గతంలో ఇబ్బంది పడేవాళ్ళం జీరో బిల్లు రావడం వల్ల ఆర్థిక భారం తగ్గింది. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. లబ్ధిదారులు తునికి శారద మణుగూరు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి ప్రసాద్ రావు, అసిస్టెంట్ కమిషనర్, ఇతర శాఖల అధికారులు లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి

**నల్లగొండ ప్రతినిధి,జనంసాక్షి:**
నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## ప్రమాదవశత్తు బావిలో పడిపోయిన వరి కోత మిషన్



**పెన్ పహాడ్, ఏప్రిల్ 02 (జనంసాక్షి ) :**
మండల పరిధిలోని చీదెళ్ల గ్రామనికి చెందిన రైతు దేవరం ప్రభాకర్ రెడ్డి(వరి కోత మిషన్ ) తంగేళ్ల గూడెం గ్రామ రహదారి మధ్యలో నిన్న పొలం కొయ్యటానికి వెళ్లిన వరి కోత మిషన్ డ్రైవర్ నడుపుతుండగా, అదుపుతప్పి, వరి కోత మిషన్ పొలం ప్రక్కన ఉన్న నీరు లేని బావిలో పడిపోయింది. వెంటనే డ్రైవర్ వరికల్లు సైదులు చాక చక్యంగా వరి కోత మిషన్ మీద నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు . ఎలాంటి ప్రాణ నష్టంజరగలేదు. భారీ క్రేన్ సాయంతో వరి కోత మిషన్ ని బావిలో నుంచి బయటికి తీయడం జరిగింది. కోత మిషన్ పార్ట్స్ దెబ్బ తినడం వల్ల భారీ నష్టం జరిగిందని తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగనందుకు ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. బాధితులు పెనపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## పసునూరు సుధాకర్ రెడ్డికి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి నివాళి

**అనుముల, ఏప్రిల్ 2 జనంసాక్షి:**
అనుముల మండలం కొరివేణి గూడెం గ్రామానికి చెందిన పసునూరు కిరణ్ రెడ్డి తండ్రి పసునూరు సుధాకర్ రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమంలో నాగార్జున సాగర్ శాసన సభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ ఉపాధ్యక్షుడు కలసాని చంద్రశేఖర్, గుర్రంపోడు ప్రాంతానికి చెందిన నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, పండిత్ రెడ్డి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ



**కోదాడ, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర' శోభాయమానంగా జరిగింది. శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఈ యాత్రను మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, ఏబీవీపీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని .హనుమంతుని ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, బండారు కవితా రెడ్డి, యాద నవీన్, రచ్చ సతీష్, లక్ష్మి, వెంకటేశ్వరరావు,భూమా గణేష్, కనగాల వెంకటరామయ్య,బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సాతులూరి హనుమంతరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి దిశగా పోచంపల్లి మండలంలో గ్రామ సభలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**



మండలంలోని గ్రామ పంచాయతీలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. జూలూరు, దంతూర్, ఇంద్రియాల, గౌస్‌కొండ, జగత్‌పల్లి, పెద్దరావులపల్లి, జిబ్లాక్‌పల్లి, పిల్లాయిపల్లి, భీమనపల్లి, శివారెడ్డిగూడెం, దోత్తిగూడెం, ధర్మారెడ్డిపల్లి, అంతమ్మగూడెం గ్రామాల్లో ఈ సభలు జరిగాయి. మండల ప్రత్యేక అధికారి సి. రమణి పిల్లాయిపల్లి గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత రెండున్నర సంవత్సరాల్లో అమలు చేసిన పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రాలను సభకు హాజరైన ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)**



భద్రాద్ర కొత్తగూడెం జిల్లా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బుడ్డగూడెం సమీపంలోని కిన్నెరసాని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడ్ చేసుకుని వస్తున్న రెండు ట్రాక్టర్లను మోరంపల్లిబంజర్ సమీపంలో సిబ్బందితో అక్కడకు చేరుకుని పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను తహశీల్దార్కు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఇరవెండి గ్రామసభ గందరగోళం

**ఐటీసీ సిఎస్ఆర్ నిధులతో తీర్మానం లేకుండానే డ్రైనేజీ నిర్మాణ పనులు**

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ గందరగోళంగా సాగింది. గ్రామ సభలో పలు సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బిజెపి నాయకుడు బాలు నాయక్ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో ఐటిసి సిఎస్ఆర్ నిధులతో ఎలాంటి తీర్మానం లేకుండానే డ్రైనేజీ పనులు చేయించారని సభలో అధికారులను నిలదీశారు. దీంతో గ్రామసభ రసాభాసగా మారింది. అనంతరం గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు, ఐకెపి ఎపిఎం హేమంతిని, పంచాయతీ కార్యదర్శి స్పందన, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, తాళ్లూరి రాధాకృష్ణ, పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం..**

**చండూరు, ఏప్రిల్ 02 (జనంసాక్షి)**



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సర్వాయి పాపన్న సర్కిల్ వద్ద గురువారం ఉదయం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. గౌడ సంఘం నేతల నివాళి: ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, కోశాధికారి బొల్లాపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు మోగుదాల దశరథ గౌడ్, తండు వెంకట్ గౌడ్, మోగుదాల వెంకటేశం గౌడ్, పందుల వెంకన్న గౌడ్, నల్ల సత్యనారాయణ గౌడ్ ,గీత కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షుడు నకరికంటి బిక్షమయ్య గౌడ్, మండల అధ్యక్షుడు తందార యాదయ్య గౌడ్, అంజయ్య గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు.

## ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ముందుకు సాగాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
ఆర్యవైశ్యులు కలిసిమెలిసి పని చేయాలని ఆర్యవైశ్య జిల్లా సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా అన్నారు.వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బండారు రాజా పుట్టినరోజు సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్న ఆర్యవైశ్యులు కులంలోని పేదవారికి అండగా నిలబడాలని కోరారు.ఆర్యవైశ్యులు నిర్వహించే ప్రతి కార్యక్రమంకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, సంఘ నాయకులు గోపారపు రాజు, రాచకొండ శ్రీనివాస్, బెలిదె శ్రీనివాసులు, బిక్కుమల్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్, బిక్కుమళ్ల ఉపేందర్, బొల్లం సురేష్,గుండా వెంకన్న, బో నగిరి విజయ్, యామా సంతోష్, వెంపటి శబరినాథ్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము,మహంకాళి సోమయ్య, గుడుగుంట్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అరుణ్-మధురిల వివాహ వేడుక

**నూతన దంపతులను ఆశీర్వదించిన గుర్రంపోడు మండల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి**

**గుర్రంపోడు, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
గుడిపల్లి మండల పరిధిలోని అంగడిపేటలో గల శివ కన్వెన్షన్ హాల్ శుక్రవారం నాడు ఒక శుభకార్యానికి వేదికైంది. మేరెడ్డి మధుసూదన్ రెడ్డి కుమారుడు అరుణ్, వధువు మధురిల వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న అరుణ్-మధురిలు అన్యోన్యంగా ఉంటూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ , గంగిడి శోభ, లక్ష్మారెడ్డి లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మధుసూదన్ రెడ్డి గారి కుటుంబ అభిమానులు విచ్చేసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి : ఎంఆర్వోకు వినతిపత్రం అందజేత

**గుర్రంపోడు, ఏప్రిల్ 2, జనంసాక్షి**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని చేపూర్ గ్రామపంచాయతీలో గురువారం నిర్వహించిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తమ డిమాండ్లను వినిపించారు. వికలాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ, ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొమ్ము హరికుమార్ ఆధ్వర్యంలో పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వృద్ధులకు అందుతున్న పెన్షన్‌ను ?2,000 నుండి ?4,000లకు, వికలాంగులకు అందుతున్న ?4,000 పెన్షన్‌ను ?6,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న సుమారు 2 లక్షల మంది చేయూత ఆసరా లబ్ధిదారులకు తక్షణమే ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు.మరిన్ని కీలక అంశాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం



పంపిణీ చేసే ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు 5 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, అలాగే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వికలాంగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాలను ఎమ్మార్వో గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వికలాంగుల సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో ప్రజా పాలన గ్రామసభలు జయప్రదం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీల దగ్గర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ గ్రామసభలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి ఉదయం 10 గంటలకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) ఆలపించడంతో కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.గ్రామ పంచాయతీల వద్ద ఏర్పాటు చేసిన ఈ సభల్లో ప్రజల నుండి గ్రామ అభివృద్ధికి సంబంధించిన వినతులను, వ్యక్తిగత సమస్యలను గ్రీవెన్స్ దరఖాస్తుల రూపంలో స్వీకరించారు వీటిని వెంటనే రిజిస్టర్ చేయడం జరిగింది అధికారులు మాట్లాడుతూ ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం ఇతర ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి ఉన్నతాధికారులు తహసీల్దార్ సరోజ పావని, ఇన్చార్జి ఎంపీడీవో సంగీత, ఎస్సై కృష్ణయ్య, వ్యవసాయ అధికారి శివరాం, హౌసింగ్ ఏఈ సౌమ్య, ఇరిగేషన్ సాయి రెడ్డి, పంచాయతీరాజ్ మధు, ఏపిఎం మధుసూదన్, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, గిరిధవర్లు సత్యనారాయణ, శ్యామ్, దామోదర్ తదితరులు వేర్వేరు గ్రామసభల్లో పాల్గొని దిశానిర్దేశం చేశారు మండలంలోని సర్పంచులు అరూరి నరేష్, వడ్డే సైదిరెడ్డి, బెల్లి జానయ్య, గడ్డం పద్మ, జూలకంటి నాగిరెడ్డి, వీరబోయిన నాగరాజు, బూర సరిత, కొత్త దశరథ, సన్రాల నాగరాజు, పెద్ది కృపాకర్, పాల్వాయి సైదిరెడ్డి, మల్లె శిరీష, బ్రాహ్మణుల రోజా, నకరికంటి ప్రసన్న, బొబ్బలి కావ్య, కట్ట అనిత, నన్నే బోయిన పార్వతమ్మ, రాయరపు ఉమా, బొమ్మ కంటి కల్పన, కొండేటి జలంధర్, చిట్యాల సునీత, కునుకుంట్ల అంజయ్య, జూలకంటి లలిత, కూరేళ్ల నాగమణి, అందం రేణుక, పందిరి మారయ్య, రాయించు జానయ్య మండల పంచాయతీ కార్యదర్శులు ఈ సభలను సమన్వయం చేశారుఈ కార్యక్రమం లో ఐ.కె.పి సంఘం సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామల పెద్దల సమక్షంలో జరిగిన ఈ సభలు, ప్రజల భాగస్వామ్యంతో మండల వ్యాప్తంగా గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. పారదర్శకమైన పాలనను అందించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని అధికారులు వెల్లడించారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభ



**పెన్ పహాడ్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి, పొట్ల పహాడ్, గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలలో గురువారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామసభలను నిర్వహించారు అన్నారం బ్రిడ్జి గ్రామ సర్పంచ్ సుందరి రామారావు అధ్యక్షతన, పొట్లపహాడ్ గ్రామంలో మేకపోతుల చిన్న లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అన్నారనీ బ్రిడ్జి గ్రామానికి స్పెషల్ అధికారి టి ఏ వెంకటేశ్వర్లు, పొట్లపహాడ్ గ్రామానికి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మర్కాల రంజిత్ రెడ్డి, కార్యదర్శులు దొంగరి గీత, నాగేశ్వరరావు హాజరై గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, డ్రైనేజీ సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్నామని, వీటిని తక్షణమే పరిష్కరించాలని విన్నవించుకున్నారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీ పథకానికి అర్హులై ఉండి, ఇంతవరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ గ్రామ సభలో కొత్తగా దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు గంగారపు సతీష్, పొడపాంగి స్వాతి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



## క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

**సూర్యాపేట(జనంసాక్షి):** క్రీడాకారులను ప్రోత్సహించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 17వ వార్డు అంబేద్కర్ నగర్ గ్రౌండ్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు దారోజ్ భాగ్యరాజు ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి క్రీడాకారుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు.సూర్యాపేటలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో 32 టీములు పాల్గొనడం అభినందనీయమని అన్నారు.యువత సరైన మార్గంలో నడవాలంటే చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండాలన్నారు.క్రికెట్ టోర్నమెంట్ కోసం సహకరించిన దాతలు ధరోజు భాగ్యరాజ్, అమృత రాజ్, వల్దాస్ రాజీవ్, షేక్ అప్రోచ్, ఆర్గనైజింగ్ చేసిన మనోహర్, మనీలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, దండు మైసమ్మ తల్లి దేవాలయ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, ఎర్ర పృథ్వీ రెడ్డి, షేక్ గౌస్, రామకృష్ణ, మిర్యాల రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- బీసీటీయు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్**



**సూర్యాపేట(జనంసాక్షి):** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.పాపన్నను స్ఫూర్తిగా తీసుకోని బడుగు బలహీన వర్గాలు బహుజన రాజ్యస్థాపనే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నాటి దొరల అరాచకాలు, దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన గొప్ప యోధుడని కొనియాడారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం పరితపించిన పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ గౌడ్, గొపగాని సుధాకర్ గౌడ్ గుణగంటి సురేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి వేణు సిద్ధార్థ గౌడ్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రవి, కార్యదర్శి సురభి శ్రీధర్ గౌడ్, తుంగతుర్తి డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, తండ అంజయ్య గౌడ్, బైరు విజయ్ గౌడ్, చిత్తలూరి రవీందర్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్, పులుసు శ్రీనివాస్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, బాలగాని కుమార్ గౌడ్, మట్టపల్లి సైదులు గౌడ్, రెడ్డి మల్లికార్జున గౌడ్, గునుగుంట్ల నాగరాజు గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్,రాచకొండ ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన గ్రామ సభల ద్వారా
# ప్రజల సమస్యలు పరిష్కారం!
## ఎంపీడీవో సునీత

**నూతనకల్ ఏప్రిల్ 2(జనంసాక్షి)** ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు ఐదు అంచెలలో జరుగుతుందని గురువారం ఎంపీడీవో సునీత మిర్యాల గ్రామసభలో పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు గ్రామాలలో త్రాగునీటి, పారిశుధ్యం, సిసి రోడ్ల నిర్మాణం వృద్ధాప్య పెన్షన్ లపై ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని ప్రజలు వాటిని సద్వినియోగించుకోవాలని వారు కోరారు. మండల వ్యాప్తంగా 17 గ్రామపంచాయతీలలో గ్రామసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు ఇందిరమ్మ గృహాల పైలెట్ ప్రాజెక్టు బక్కహేమ్లు తండా గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేసిన తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి .ఈ గ్రామసభలలో డిఎల్పిఓ నారాయణరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్,ఏపీడి సురేష్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై రావుల నాగరాజు, గ్రామ ప్రత్యేక అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**అనాజిపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాని కి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్**



**భువనగిరి రూరల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి)** భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవనీకి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యర్యంలో ఆహ్వానించిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ , గ్రామశాఖ అధ్యక్షులు బాతుక అశోక్,వార్డు సభ్యులు ఎదునూరి చంద్రయ్య,గడుగు నరేష్, కడరి భారత్,నీలం వెంకటేష్,గోగు పోచయ్య, గంగాధరీ మల్లేష్, గోదా మల్లేష్, మాకోలు శివ, శ్రీరాం శరత్ యాదవ్,నీలం సుదర్శన్,కడరీ భాను,కొత్తపల్లి శివ,జూపల్లి లింగస్వామి, నాగరాజు, అభినయ్,తదితర నాయకులు పాల్గొన్నారు.





## తుంగతుర్తి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధ్యక్ష వహించిన గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు ఉప సర్పంచ్ నక్కల నాగమణి అధ్యక్షతన తుంగతుర్తి గ్రామపంచాయతీ యందు గ్రామసభ నిర్వహించడం జరిగింది అధ్యక్ష వహించిన మెండే ముత్యాలు మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా వచ్చేటటువంటి స్కీమ్స్ ను అందరికీ అందే విధంగా సహకరిస్తానని చెప్పాడు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రభుత్వం ఆదేశాల ప్రకారం గ్రామంలో కళ్యాణ లక్ష్మి గృహ జ్యోతి ఇందిరమ్మ ఇళ్ల రుణమాఫీ లబ్ధిదారులు రైతుబంధు లబ్ధిదారులు రైతు బీమా లబ్ధిదారులు పాల్గొని వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది లబ్ధి చెందిన ప్రతి ఒక్కరూ వారి యొక్క సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది గ్రామ సభకు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ అధికారి మహేష్ గ్రామ సెక్రెటరీ పవిత్ర కరెంట్ లైన్మెన్ మెండే జలంధర్ జిపిఓ రామస్వామి గ్రామ పోలీస్ మహేష్ వర్మ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యాపారులకు న్యాయం చేయాలి



**సూర్యాపేట(జనంసాక్షి):**
చిన్న దుకాణాలకు ఇచ్చే మార్జిన్ ను తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సూర్యాపేట పట్టణ చికెన్ సెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చికెన్ షాపులు బంద్ పెట్టి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి. తిరుమల్ రెడ్డి,సంఘం గౌరవాధ్యక్షులు ఎస్ కె. అఫ్జల్ మాట్లాడుతూ కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు రోజుకో విధంగా చికెట్ ధర నిర్ణయించడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని, వినియోగదారుల చేత మాటలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారులు కూడా జరుగుతున్న పరిణామాలను, చికెన్ దుకాణాల యజమానులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్ధం చేసుకొని సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వివిరెడ్డి, సైదులు,కిరణ్ రెడ్డి, ఎజాజ్, ఇంతియాజ్, మణికంత, ఆయూబ్ ఖాన్, రాయల్ మాలిక్, ఆర్ఆర్. వెంకటేష్, ఫరీద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొనుగోడు గ్రామంలో పాపన్న గౌడ్ కి ఘన నివాళులు

**గరిడేపల్లి, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**



పొనుగోడు గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316 వ వర్ధంతి సందర్భంగా పొనుగోడు గ్రామ గౌడ యువత ఆధ్వర్యంలో మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఒక్క గౌడ కులం కోసం మాత్రమే కాకుండా సమాజంలో అణగారిన వర్గాలకు గొంతుకై నినందించారన్నారు. ఆనాటి కాలంలోనే బహుజన వర్గాలను ఐక్యం చేసి గోల్కొండ కోటని ఏలిన ఘనుడు అన్నారు. నేటి యువత వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చామకూరి అంజి గౌడ్, చామకూరి మహేష్ గౌడ్ , అనంతు ఉమేష్ గౌడ్, అనంతు మహేష్ గౌడ్, చామకూరి వీరబాబు గౌడ్, అనంతు నాగరాజు గౌడ్, అనంతు మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన సదస్సును జయప్రదం చేయండి

**భూదాన్ పోచంపల్లి,భువనగిరి టౌన్ ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
ఈనెల 6న పట్టణంలోని జి.బి.ఆర్ గార్డెన్‌లో మూసీ ప్రక్షాళన గోదావరి జలాల సాధన పై నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు గూడూరు అంజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రైతు సంఘం మండల కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ కాలుష్యంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదావరి జలాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేలాపనలు మానుకో
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ ఎండి జహంగీర్

**భువనగిరి, ఏప్రిల్ 02 (జనంసాక్షి)**



కేరళ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారంలో భాగంగా భారతదేశంలోని ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్న కేరళ వామపక్ష ప్రభుత్వం పై రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. కేరళ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తూ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయ విలువలు తప్పి మాట్లాడుతున్నారని, మతోన్మాద బిజెపిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రాల హక్కులకై పోరాడుతూ అత్యంత పేదరికాన్ని నిర్మూలించి దేశంలోనే ఉత్తమ పాలన అందిస్తున్న వామపక్ష ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని బీజేపీ కి అంటగడుతూ మాట్లాడడం పూర్తిగా అసంబద్ధమని అన్నారు. కమ్యూనిస్టులతో పెట్టుకుంటే మీ మనుగడకే ప్రమాదం అని అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి లోపాయకర పొత్తులు పెట్టుకొని పోటీ చేసిన విషయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. ఎల్ డి ఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ -బిజెపిలు లోపాయకారి ఒప్పందాలు కుదుర్చుకొని పనిచేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఇది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కనబడడం లేదా అని వారు అన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మద్దిరాల ఏప్రిల్ 2(జనంసాక్షి)**



తాసిల్దార్ తబిత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తబిత అన్నారు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా మండల లోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలను ప్రణాళిక బద్ధంగా ప్రణాళికలు చేసుకోవాలని గ్రామాల్లో తీర్మానాలు చేశారు అన్ని శాఖల అధికారులతో సమన్వయమై గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు

**మునగాల, ఏప్రిల్ 2(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో 90 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం అభినందనీయమని, సభల ఏర్పాటు మాత్రమే నిర్వహించడం కాదని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తాడ్వాయి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన 90 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆయన గ్రామంలోని పారిశుధ్య, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామ ఇంచార్జ్ అధికారిణి పి ఆర్ ఈ వసంతకు వినతిపత్రాన్ని అందజేశారు. పారిశుధ్యం విషయంలో ఎవరి ఇంటి ముందు వారు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పి ఆర్ ఈ వసంత గ్రామ ప్రజలను సూచించారు. వర్షాకాలం వచ్చిందంటే ఇంకా గ్రామ సమస్యలు పెరిగే అవకాశం ఉన్నందున త్వరగా ప్రజలు స్పందించాలని కోరారు. అంతేగాకుండా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చర్మకారుల అభ్యున్నతికి టీఎస్ఎల్ఐపిసి అభివృద్ధి కీలకం

### ఫ్యూచర్ సిటీ తరహాలో స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలో చర్మకారుల సామాజిక, ఆర్థికాభివృద్ధికి టీఎస్ఎల్ఐపిసి ను ఫ్యూచర్ సిటీ నమూనాలో స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాలని దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నదేమిటంటే, రాష్ట్ర విభజన అనంతరం లిడ్‌కాప్ సంస్థను టీఎస్ఎల్ఐపిసిగా మార్చినప్పటికీ, దీనిని కేవలం ప్రభుత్వ కార్పొరేషన్‌గా కాకుండా ఆదాయం సృష్టించే స్వయం సమృద్ధి సంస్థగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది ఎకరాల భూములను లెదర్ పార్కులు, ఇండస్ట్రియల్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తే భారీ ఆదాయం సమకూరుతుందని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇండియన్ ఫుట్‌వేర్ అండ్ లెదర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఈఒఆఖ)' కింద లభించే నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, మెగా లెదర్ క్లస్టర్ల ఏర్పాటు ద్వారా పరిశ్రమను బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖల అవసరాల కోసం అవసరమైన తోలు ఉత్పత్తులను టీఎస్ఎల్ఐపిసి ద్వారా కొనుగోలు చేసేలా విధానాలు అమలు చేయాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో తోలు ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని 'మేక్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌తో ఈ-కామర్స్ వేదికలు, ఎగుమతుల ద్వారా ఉత్పత్తులను విక్రయిస్తే సంస్థకు ఆర్థికంగా బలం చేకూరుతుందని వివరించారు. రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది మాదిగ సామాజిక వర్గం ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేసిన బాలయ్య, వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు అవసరమని అన్నారు. తోలు పరిశ్రమలో వారికి ప్రాధాన్యత కల్పించడంతో పాటు నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గీత కార్మికుల మాదిరిగా అబ్కారి శాఖలో రిజర్వేషన్స్, గనుల శాఖ ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులకు కల్పిస్తున్న రిజర్వేషన్ మాదిరిగా తోలు పరిశ్రమంలో ప్రత్యేకంగా మాదిగలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాం. చేనేత కార్మికులకు ఉన్న భరోసా మాదిరిగా చర్మకారులకు కూడా ఉపాధి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై ప్రభుత్వం, రాజకీయ పార్టీలు సమగ్రంగా సమీక్షించాలని కోరారు.

# హనుమంతుని జయజయధ్వనులతో భువనగిరి వీధుల్లో భారీ విజయ యాత్ర

## విహెచ్పీ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఐక్యతకు పిలుపు

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**



భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్ర ఘనంగా జరిగింది. పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీకి యాదాద్రి భువనగిరి జిల్లా కమిషనరేట్ ఎస్పీ అక్షాంశ్ యాదవ్ పూజలు నిర్వహించి కాషాయ జెండా ఊపి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ అంగరంగ వైభవంగా జరిగింది. పాల్గొన్న భక్తులు రామనామ స్మరణతో పాటు హనుమంతుని జయజయకారాలతో భక్తి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తగా పాల్గొన్న ఆర్ వాయిస్ జర్నలిస్ట్ నవత మాట్లాడుతూ, "గడపలోపల కులం, గడప దాటితే మనం అందరం హిందువులం" అనే సందేశంతో సమాజంలో ఐక్యత అవసరాన్ని ప్రస్తావించారు. దేశానికి విఘాతం కలిగించే శక్తులను ఎదుర్కొంటూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, శివాజీ వారసత్వం, ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. అలాగే స్త్రీ రక్షణ, గోరక్షణ వంటి అంశాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి





శ్రీవాణి రవికుమార్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ విజయ యాత్ర భక్తి, ఉత్సాహం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# ప్రమాదకరంగా మారిన ప్రధాన కూడళ్ళలో సూచికలు ఏర్పాటు చేయాలి

**చండూరు, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**



చండూరు మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి పై ప్రధాన కూడళ్ళలో అతివేగంగా వాహనాలు నడపడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి అన్నారు. పెట్రోల్ బంక్ నుండి డాన్ బోస్కో కళాశాల టర్నింగ్ వరకు అనేక కూడళ్ళలో ప్రజలు, వాహనదారులు రోడ్డు దాటడం, వాహనాలు యూటర్న్ చేసుకోవడం జరుగుతుందని అలాంటి పరిస్థితుల్లో సర్కిళ్ళ దగ్గర అతివేగంగా బైక్ లు ఇతర వాహనాలు రాకపోకల వల్ల ఎప్పుడు ఏ ప్రమాధం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, తక్షణమే సూచిక బోర్డులు, రోడ్డు దాటే దగ్గర క్రాసింగ్ గీతలు, లైటింగ్ తో కూడిన ప్లాస్టిక్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాద నివారణా చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు మీద మట్టి, ఇసుక చేరడంతో బైక్ ప్రమాదాలు అనేకం జరుగుతున్నాయని, టర్నింగ్ ల దగ్గర సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల ఇటీవలే డివైడర్ కి కారు ఢీకొట్టి నాసిరకంగా నిర్మించిన రాతి గోడ కూలిందని, పెను ప్రమాదాలు సంభవించిన తర్వాత దిద్దుబాటు చర్యలు కాకుండా, ప్రమాదాలు జరగకుండా తక్షణమే నివారణా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులను, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా తగు చర్యలు తీసుకోని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఎం జి యు & తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4న మెగా జాబ్ మేళా

**నల్లగొండ ప్రతినిధి, జనంసాక్షి:**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మరియు టాస్క్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొననున్నట్లు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా హరీష్ కుమార్ తెలిపారు. ఐటీ, ఫార్మా, అగ్రికల్చర్ మరియు బ్యాంకింగ్ రంగాలలో సుమారు 1500 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమో, ఇంజనీరింగ్ బీఎస్సీ అగ్రికల్చర్, బీకాం, బీఫార్మ, ఎంబీఏ, ఎంసీఏ ఎం ఎస్ సి, డిగ్రీ చివరి సంవత్సరం అభ్యర్థులు సైతం పోస్టర్లు పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో రిజిస్ట్రేషన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావచ్చు అని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 7095922360, 9989260671, 9502771776, 9642676777, 9704810880 సంప్రదించాలని ఆయన తెలిపారు.



# ఘనంగా పాపన్న వర్ధంతి వేడుక

**వలిగొండ,ఏప్రిల్ 2 ( జనం సాక్షి)**

మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు బొడిగే ఐలయ్య మాట్లాడుతూ... బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలగోని పెద్ద బిక్షపతి, బాలగోని మల్లయ్య, బందారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా పోలంపల్లి వెంకటేశ్వర్లు

**మునగాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**



తెలంగాణా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా పోలంపల్లి వెంకటేశ్వర్లును ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ గురువారం వెంకటేశ్వర్లుకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లేపల్లి గోపి, షేక్ రషీద్, పోలంపల్లి సైదులు, కేశగాని చిన్ని, బాలెంల సత్యనారాయణ, మీసాల వినయ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వడ్డెరలకు ఎస్టీ హోదా ఇవ్వకపోతే ఉద్యమమే

**కోదాడ, ఏప్రిల్ 1 (జనంసాక్షి):**

వడ్డెర కులస్తుల న్యాయమైన హక్కులను ఇకపై నిర్లక్ష్యం చేయడం సహించబోమని, తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పీట్ల శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం విజయవాడకు వెళ్తూ మార్గమధ్యలో కోదాడ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దశాబ్దాలుగా వడ్డెర సమాజం అన్యాయానికి గురవుతోందని, అభివృద్ధి ఫలాలు అందని వర్గంగా మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. వడ్డెరల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రుణాలు, సబ్సిడీలు అందించాలి అన్నారు. విద్య, ఉద్యోగాల్లో వడ్డెరలకు సముచిత అవకాశాలు కల్పించకపోతే సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి తక్షణ నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే వడ్డెర సమాజం ఏకమై తీవ్ర స్థాయిలో పోరాటానికి దిగుతుందని పీట్ల శ్రీధర్ గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లయన్స్ క్లబ్ 52వ చార్టర్ నైట్ వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో లయన్స్ క్లబ్ 52వ చార్టర్ నైట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా లయన్స్ క్లబ్ స్థాపన, లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. గత ఏడాదిలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను సమీక్షించారు. ఈ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులను,క్లబ్ అభివృద్ధికి, సమాజ సేవకు కృషి చేసిన సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని అన్నారు. ఈ వేడుకల్లో జీఎస్టీ కోఆర్డినేటర్ తీగల మోహన్ రావు,ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కవి ప్రసాద్,సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ సతీష్ కుమార్,డిసిఎస్ చిలుకూరి రామకృష్ణ, డిసిటి గట్టుపల్లి అశోక్ రెడ్డి, జీఎంటి కోఆర్డినేటర్ గుడిపూరి వెంకటేశ్వరరావు, లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దోసపాటి గోపాల్,రీజియన్ చైర్ పర్సన్ సంతోష్ కొండ, జోన్ చైర్ పర్సన్లు లక్ష్మారెడ్డి కొండపల్లి, తన్నీరు ప్రమీల, రీజియన్ సెక్రెటరీ బెజగం ఫణి కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్, కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు తదితరులు పాల్గొన్నారు.






# నేలమర్రి మాజీ సర్పంచ్ జలగం సోమయ్యకు అంతిమ వీడ్కోలు

**మునగాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**



మండల పరిధిలోని నేలమర్రి గ్రామ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య కమ్యూనిస్టుగా, ఎర్రజెండా పేదలకు అండ అని నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు జీవించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం నేలమర్రి గ్రామ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ, జలగం సోమయ్య అలియాస్ సుందరయ్యగా పిలువబడిన సోమయ్య నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్రజెండా నాయకత్వాన్ని వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపు కొరకు రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, గీసే వాడికే చెట్టు కావాలని, దున్నేవానికి భూమి కావాలని, పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాల్లో ముందుండి పోరాడిన వ్యక్తి అని, సబ్బండ వర్గాల హక్కుల కొరకు ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన ప్రతి ఉద్యమంలో సోమయ్యకు తనకంటూ ఒక ప్రత్యేకత ఉందన్నారు. 2018 సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది ఊరు అభివృద్ధి కొరకు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీగా నిలిచారని అన్నారు. కడవరకు కమ్యూనిస్టుగా పేదల పక్షాన నికరంగా నిలబడిన కామ్రేడ్ అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వేల్పుల వెంకన్న, సిరపంగి నరసయ్య, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బట్టుపల్లి సుందరయ్య, కొంపెల్లి కోటయ్య, బచ్చలకూర సుధాకర్, జలగం జీడయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర మంగమ్మ తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## తాసిల్దార్ నూకల రాజేందర్ రెడ్డి

**మేళ్లచెరువు (జనం సాక్షి)**



మేళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసీల్దార్ నూకల రాజేందర్ రెడ్డితో కలిసి మేళ్లచెరువు గ్రామ సర్పంచ్ శ్రీమతి బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఈ ధాన్యం కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం చే నిర్వహించబడిన ఈ కేంద్రంలో మద్దతు ధర 1 క్వింటాలకుఏ గ్రేడ్ ధాన్యంకు 2389 రూపాయలు సాధారణ రకముకు2369 రూపాయలకి కొనుగోలు చేయడం జరుగుతుంది రైతులందరూ దళారుల చేతిలో మోసపోకుండా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి భాస్కర్ రెడ్డి, సంఘ పర్సన్ ఇంచార్జ్ శ్రీమతి ఎమ్ రాంబాయి కార్యదర్శి గుమ్మిత వెంకటరెడ్డి గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి పసుపులేటి నాగమణి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం నాగరాజు మెడికల్ ఆఫీసర్ సుధాకర్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ○సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల, ఏప్రిల్ 3(జనంసాక్షి):**



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" గ్రామ సభ గురువారం నర్సింహాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి దారుల వివరాలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తెచ్చే నూతన పథకాల వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇలాంటి గ్రామ సభలు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు విధిగా పాల్గొనాలని, పథకాల అమలుకు సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని. నేటికీ నూతన పాలకవర్గాలు ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి భవిష్యత్తులో గ్రామంలో మౌలిక సదుపాయాలు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు, గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం, ఆక్రమణకు గురవుతున్న గతంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చిన భూమిలో మిగిలిపోయిన స్థలాలను కాపాడటం, ద్వారకానగర్ నుంచి నర్సింహాపురం, నర్సింహాపురం నుంచి ఆకుపాముల వరకు బీటీ రోడ్డు నిర్మాణాలపై చర్చ చేసి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ రెడ్ల బోయిన ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్, కేశగాని కామేశ్వరివెంకన్న, రేపూరి కళ్యాణి బాబు, మిాసాల బిక్షం, విద్యుత్ అధికారులు, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్ వాడి, సమభావ సంఘం లీడర్లు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం..

## సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తాం..

## రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి..

**కోదాడ, ఏప్రిల్ 1( జనంసాక్షి):**



కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్ఠానం నియమించిన సందర్భంగా కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి, రాబోవు ఎన్నికలలో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో భారతదేశం ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు విజయవంతం

**చండూరు, ఏప్రిల్ 02 (జనంసాక్షి)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా గురువారం నాడు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని శీలా అనసూయ శంకర్ రావు గార్డెన్స్, అంగడిపేట వార్డ్ ఆఫీస్ వద్ద వార్డు సభలను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ.. సమాజంలో లింగ సమానత్వం చాలా ముఖ్యం. పిల్లల్లో చిన్నప్పటి నుంచే ఈ భావనను పెంపొందించాలి. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే మా లక్ష్యం. పట్టణంలో పందుల బెడదను నివారించి, చండూరును స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. అటవీ శాఖ కు సంబంధించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయాలని అధికారులు ప్రజలను కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి ప్రభుత్వ హాస్టళ్లలో కల్పిస్తున్న వసతులు, నాణ్యమైన భోజనం గురించి వివరిస్తూ, అర్హులైన విద్యార్థులను హాస్టళ్లలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇండ్ల నిర్మాణ పురోగతి మరియు మౌలిక వసతులపై చర్చ.డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల సమస్యలపై ప్రజల నుంచి విన్నపాలు స్వీకరణ.పింఛన్లు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ. మున్సిపల్ పన్నుల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, ఖుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ, కలిమికొండ పారిజాత, కటకం రమేష్, ఐ/సి మేనేజర్ అరుణ, వార్డ్ ఆఫీసర్లు సాయి రామ్, శ్రీరాములు, అరవింద్ రెడ్డి మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుక

**మునగాల, ఏప్రిల్ 3(జనంసాక్షి):**



మునగాల మండల కేంద్రంలో శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా కంఠమహేశ్వర దేవాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బహుజన నాయకులు, గౌడ కులస్తులు గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుజన నాయకులు, గౌడ కులస్తులు మాట్లాడుతూ, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" అని ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నారగాని వెంకయ్య (పెద్ద గౌడు నారగాని వెంకన్న) మామిడి శ్రీను గౌడ్, మండవ శ్రీను గౌడ్, మండవ శ్రీనివాస్ గౌడ్( ఆర్ఎంపి ), గుండు నాగేశ్వరావు గౌడ్, అమరగాని శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతోనే ప్రజాపాలన బలోపేతం

## మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి




**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ ప్రారంభానికి ముందు రాష్ట్ర గీతం ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో చదివారు. ప్రభుత్వ పథకాల వివరాలను వినిపించి గ్రామ సభను అయన ప్రారంభించారు. గ్రామసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక అమలుకు గ్రామ సభలే వేదిక అని అన్నారు. కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు చేరేలా గ్రామ వార్డు సభలను సమగ్రంగా నిర్వహిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను స్పష్టంగా ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులు వాటి వినియోగంపై వివరాలు గ్రామ సభల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, వ్యవసాయ బోర్లు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాలు వంటి పథకాలపై గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సభలో ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిని పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మౌలిక వసతులు, కొత్త దరఖాస్తులపై గ్రామ, వార్డు సభల్లో చర్చలు, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సభలు ప్రశాంతంగా జరపాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కొత్త దరఖాస్తుల స్వీకరణ గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన తాగునీరు, పారిశుధ్య పనులపై ఎంపిడిఓ, సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు సమీక్ష నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామసభను ఉద్దేశించి ఎస్ఐ అజ్మీరా రమేష్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ దృష్ట్యా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సిసి కెమెరాలకు సహకరించాలన్నారు. పట్టణ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ కేంద్రం మొత్తం పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఉందన్నారు. దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛందంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని మహిళల భద్రతపై పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. తనవంతు బాధ్యతగా సీసీ కెమెరాల కొనుగోలుకు 25 వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామసభ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నవీన్ కుమార్, ఇంచార్జ్ ఎంపిడిఓ సుధీర్ కుమార్, పంచాయతీ సెక్రటరీ దాకు నాయక్, ఉపసర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మండల విద్యాధికారి నాగేశ్వరరావు, ఎలక్ట్రిసిటీ ఏఈ దేవోజి, ఐసిడిఎస్, పిహెచ్సి, అంగన్వాడి అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకే గ్రామ సభలు : సర్పంచ్ సువర్ణ

**కనగల్లు, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకే గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని రామచంద్రాపురం సర్పంచ్ అందుగుల సువర్ణ వెంకటేశం అన్నారు.99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికలలో భాగంగా గ్రామ పంచాయతీలలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాల, సూచనల కోసమే కార్యాచరణ ప్రణాళిక కొనసాగుతుందని ఆయా గ్రామాల సర్పంచులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి అవసరాలతో పాటు గ్రామ సమస్యల గుర్తింపు, వాటి పరిష్కారాలపై చర్చ, పథకాల అమలులో పారదర్శకత పెంపు వంటి విషయాలను సభల లో మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిప్రజా పాలన సందేశాన్ని సభలో చదివి వినిపించారు. సభలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, చేయూత పథకం కింద పింఛన్లు మంజూరు చేయాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వితంతువులకు వెంటనే పింఛన్లు అందజేయాలని అధికారులకు విన్నవించారు. గ్రామ సభలలో సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

**మునగాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని అంకుర్ ప్రాంతీయ అధికారి కోటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెంలో అంకుర్ కంపెనీ యరానా విత్తన క్షేత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తెలివైన ఎంపిక విత్తనం లోనే ఉంటుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించటం, మేలు రకమైన విత్తనాలు పొందడం ఆలోచన చేయాలన్నారు. అంకుర్ ఉత్పాదనలో సోనం, శ్రీ 101, రవీనా, పద్మ, యరానా తదితర రకాల విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. సీజన్ల వారి వాతావరణాన్ని తట్టుకునే శక్తి గల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో వాడిన అన్ని రకాల విత్తనాల యొక్క క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించడంతో పాటు రైతులను విత్తన ఎంపికలో చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీలర్ చలసాని ప్రసాదరావు, రైతులు రామకృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కానికిరెడ్డి, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సెన్సస్ - 2027 పై సమీక్ష సమావేశం



**దేవరకొండ, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** దేవరకొండ రాజస్వా మండల అధికారి కార్యాలయంలో గురువారం సెన్సస్ 2027 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి అధ్యక్షత వహించి సెన్సస్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక అంశాలు మరియు ప్రణాళికలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు తాహాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఫీల్డ్ ట్రైనర్లు టెక్నికల్ అసిస్టెంట్లు హాజరయ్యారు.




## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక మండల వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు

**తుంగతుర్తి ఏప్రిల్ 3 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు కుమార్ అన్నారు, గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలో నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అధికారులు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు, ఆయా గ్రామాల గ్రామసభలలో ఆరంభంలో రాష్ట్ర గీతం ఆలపించి సభలను ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు, అనంతరం ఆయా గ్రామాల పంచాయతీల్లో ప్రభుత్వ అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా, రేషన్ కార్డులకు సన్న బియ్యం సరఫరా, అర్హులందరికీ రేషన్ రేషన్ కార్డులు పంపిణీ, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ తదితర సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు, అంతేకాక గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు ఉంటే సభలో తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన వారుంటే దరఖాస్తులు చేసుకుంటే 99 రోజుల ప్రణాళికలో భాగంగా వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు, ఆయా గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషియనున్నట్లు తెలిపారు, గ్రామాల్లో ఏ సమస్య ఉన్న గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు, ముఖ్యంగా గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాల పురోగతి ని గ్రామ వార్డు స్థాయికి చేరుతున్నాయా లేదా కొత్తగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అధికారులు వివరించారు, ఈ గ్రామ సభల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు కుమార్, తాసిల్దార్ దయానందం, డిప్యూటీ తాసిల్దార్ కంట్లమయ్య , తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాడ్యా తండాలో ప్రజా పాలన

# ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా మొదటి లక్ష్యం

### గ్రామ సర్పంచ్ నేనావత్ లక్ష్మి సర్దార్ నాయక్



**దేవరకొండ, ఏప్రిల్ 2(జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక గ్రామ, మండల స్థాయిల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడం, సంక్షేమ ఫలాలను అందించడం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా అమలు చేయబడుతోందని గ్రామ సర్పంచ్ నేనావత్ లక్ష్మి సర్దార్ నాయక్ తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అవగాహన చర్యలు గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని వేగంగా పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ఈ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డులు, ఉచిత బస్సు, ఉచిత పెన్షన్, ఉచిత గ్యాస్, గృహ జ్యోతి వంటి పథకాలు పై అవగాహన తో పాటు,ఆరోగ్య భద్రత, మహిళా సంక్షేమం, రైతుల సంక్షేమం, విద్య, యువత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలపై దృష్టి పెడతామన్నారు. ఎబిజినితి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహాయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ మలేష్ ,పంచాయతీ సెక్రెటరీ శిరీష,ఉప సర్పంచ్ వినోజ జీవన్,ఫీల్డ్ అసిస్టెంట్ లిమ్యా నాయక్ వార్డు సభ్యులు మరియు అధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# దొండపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ





**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలోని పలు సమ స్యలను లేవనెత్తారు,దీనిలో భాగంగా ముఖ్యంగా గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉం డటం వల్ల చాలా ఇబ్బం దులకు గురి అవుతున్నాము, వీధి కుక్క లు బెడద ఎక్కువగా ఉండటం, గ్రామం లో డ్రైనేజీలు సరిగ్గా లేక వర్షాకాలంలో నీరు విధులలో ప్రవహిస్తూ ఇళ్లలోకి వస్తున్నాయి,గ్రామంలో నిరు ద్యోగ సమస్య ఎక్కువగా ఉండటం వల్ల గ్రామంలోని సిమెంట్ ఫ్యాక్టరీ కర్మాగారం లో అప్రెంటిస్ట్ ట్రైనిం గ్ ఇప్పించుట గురించి పరిష్కర మార్గాలను చూపాల ని గ్రామపంచాయితీ పాలకవర్గాన్ని ప్రజలు కోరారు, అదేవిధంగా ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు,దొండపా డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి మాట్లా డుతూ మన గ్రామంలో స్కూల్లో విద్యా ర్థులు చాలా తక్కువగా ఉన్నారు,వచ్చే విద్యా సంవత్సరానికి సరైన అవగాహన తో తల్లిదండ్రులకు తెలిపి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జరిపించాలని కోరారు,మధిర వెంకట రెడ్డి మాట్లాడు తూ గ్రామంలోని సమస్యలను తెలుసు కొని పరిష్కారం దిశగా పాటుపడాలని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని కోరారు,యాటగిరి వెంక టేశ్వర్లు మాట్లా డుతూ గ్రామపరిధిలోని పరిశ్రమలైన సిమెంట్ కెమికల్ కర్మాగారాలలో పొగ కాలుష్యాన్ని నివారించి తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యా లను కాపాడా లని గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు ,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి కిరణ్,కరెంటు డిపార్ట్ మెంట్ ఏఈ సైదయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ భూపాల్ రెడ్డి,వ్యవసాయ శాఖ ఏఈఓ దుర్గ భవాని, హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఎం ఆశ,ఏఎన్ఎం ఆవు లూరి రమాదేవి, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచ ర్లు, పరిశుద్ధ కార్మికులు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## గుడిమల్కాపురం గ్రామంలో గ్రామ సభ

**చింతలపాలెం(జనంసాక్షి)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ సర్పంచ్ పొల్నేడి నరసమ్మ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు,గ్రామంలోని పలు సమస్య ల గురించి చర్చించి పరిష్కారం దిశగా అడుగులు వేశారు.ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ యం నరసింహా రావు ఎంపిడీఓ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి అనిత,వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు,వివిధ శాఖల అధికారులు ,నాయకులు, యువకు లు,మహిళలు పాల్గొన్నారు.



## హాలియా మున్సిపాలిటీలో ఘనంగా వార్డు సభలు నిర్వహణ



**హాలియా, ఏప్రిల్ 2 జనంసాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ఈ రోజు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో గురువారం వార్డు సభలు ఘనంగా నిర్వహించారు. ఈ సభల్లో ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వ పథకాలపై చర్చించడం, లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం, వార్డు స్థాయి అభివృద్ధి అవసరాలను గుర్తించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఈ సమావేశాలు దోహదం చేస్తున్నాయని తెలిపారు. మొదటి దశలో పారిశుద్ధ్యం, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాల పురోగతిని ప్రజలకు వివరించారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంతో ప్రారంభమయ్యాయి. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.వార్డు సభలు ఆయా వార్డు సభ్యుల అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గృహ జ్యోతి, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా ప్రజలు పొందుతున్న లబ్ధిని వివరించారు. అదేవిధంగా సోలార్ రూఫ్ టాప్ పైలెట్ ప్రాజెక్ట్ కోసం అనుముల గ్రామాన్ని ఎంపిక చేసిన విషయాన్ని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గౌని రాజా రమేష్, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కుందూరు వెంకటరెడ్డి, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల ఏసు రాజు, గౌహర్ జబీన్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావత్ ప్రసాద్ బాబు, ఎడవల్లి మేరి రంజిత్, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రముఖులు, వార్డు ప్రజలు పాల్గొని సభలను విజయవంతం చేశారు.



## మోడల్ స్కూల్ విద్యార్థులకు వేసవి కాలం ఇంటర్న్షిప్

### ప్రిన్సిపాల్ రాయిాసున్నిసబెగం

**వలిగొండ, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**



మండలంలోని లోతుకుంట గ్రామంలో గలమోడల్ స్కూల్ విద్యార్థులకు పది రోజులు వేసవి కాలంలో ఇంటర్న్షిప్ కోర్సు ప్రారంభించినట్టు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాయిాసున్నిసబెగం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏప్రిల్ 2 నుంచి వొకేషనల్ సబ్జెక్ట్ రిటైల్, బ్యూటిషన్విద్యార్థులకు బ్యూటిషన్ శిక్షకురాలు , రిటైల్,వొకేషనల్ టీచర్ ప్రత్యేక సెషన్ నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత గ్రూమింగ్, స్వచ్ఛత, బ్యూటిషన్ రంగంలోని ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విద్యార్థులు స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చని, ఆధునిక బ్యూటిషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంట్ ఎంతో అవసరమని తెలిపారు. ఇంటర్న్షిప్పు ఇంపార్టెజ్ షాపింగ్ మాల్, ట్రెండ్స్ సంస్థలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందుతూ, రిటైల్ రంగంలో కస్టమర్ హ్యాండ్లింగ్, సెల్స్ టెక్నిక్స్, స్టోర్ మేనేజ్మెంట్ వంటి అంశాలతో అవగాహనపెంపొందించుకొంటారని అన్నారు. పనితీరు, కంటెంట్ క్రియేషన్, టెక్నికల్ స్కిల్స్ అంశాలను నేర్చుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపరచడమే కాకుండ భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు మాత్రమే పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వొకేషనల్ టీచర్స్ ప్రభాకర్, అనిత , తదితరులు ఉన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**తుంగతుర్తి ఏప్రిల్ 3 (జనంసాక్షి):** బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపాన్నగౌడ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్న తికి చేసిన సేవలు చిరస్మరణీ యమని, దళిత, బహుజనులను ఏకం చేయడానికి ఎంతో కృషి చేసి బహుజన రాజ్యం వైపు నడిపించిన వ్యక్తి పాపన్నగౌడ్ అని పేర్కొన్నారు. బహుజన రాజ్యా ధికారం కోసం పీడిత వర్గాల పక్షాన పోరాడిన ధీరుడని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డం ఉప్పలయ్య, పులుసు వెంకటనారాయణ గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, గుండగాని శ్రీనివాస్ గౌడ్, గుండగాని సుధాకర్ గౌడ్, తునికి నాగరాజు గౌడ్, కట్ల మల్లయ్య, తొట్ల సుధాకర్ గౌడ్, మద్దెల నర్సయ్య గౌడ్, చిర్ర నరేష్, వెంకన్న, బత్తుల జలంధర్ గౌడ్, బత్తుల శ్రీను, గుండగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బొత్తలపాలెం గ్రామంలో బడిబాట



పాలకవీడు( జనంసాక్షి):

మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రముఖుల సహకారంతో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరేష్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని,మంచి అర్హత మరియు అనుభవం కల్గి చాలా చక్కగా చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు వత్తిడి లేకుండా చదువుకోవడం అంటే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటారని దానివలన విద్యార్థులకు నాలెడ్జి బాగా వస్తుందని, అలాగే ఇంకా మన ప్రభుత్వ పాఠశాలలో వుండే సౌకర్యాలు గురించి తెలియజేసి అందరు మన పాఠశాలకి పంపించాలని కోరారు. తరువాత పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ మాట్లాడుతూ మన చిన్నబడి లో చదువుతో పాటు విద్యార్థుల మానసిక, శారీరక వికాసభివృద్ధిని పెంపొందించే చాలా రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటివలన విద్యార్థులలో అల్ రౌండ్ డెవలప్మెంట్ ఉంటుందని,మన పాఠశాలలోని విద్యార్థులకు గురుకుల సీట్లు కూడా రావడం జరిగిందని,మన పాఠశాల లో ప్రీ ప్రైమరీ లో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ లలో కిండర్ గార్డెన్ పద్ధతిలో ఆట పాటలు, బొమ్మలతో విద్యార్థుల కు మంచి సబ్జెక్ట్స్ ని నేర్పించడం జరుగుతుందని,అందువలన అందరు మన ఊరిలోని ప్రభుత్వ బడికి విద్యార్థులను పంపించాలని కోరారు. తదుపరి గ్రామ పెద్దలు మాట్లాడుతూ మన గ్రామం లో ప్రీ ప్రైమరీ నుండి 10 వ తరగతి వరకు వున్నదని, అందులో చదువు మంచిగా చెబుతున్నారని, వాటితో పాటు సంస్కృతిక, కార్యక్రమాలు మరియు విద్యార్థుల కు అవసరం ఉన్నటువంటి అటలు, పాటలు నేర్పించడం వలన విద్యార్థులకు చాలా ఉపయెగపడుతుందని, అందరం కలిసి బడిబాట విద్యార్థుల కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యని పెంచి దానిద్వారా పాఠశాల అభివృద్ధి, తద్వారా గ్రామ అభివృద్ధి కి పాటుపడుదామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందె సుధారాణి రాజు, వైస్ సర్పంచ్ కిష్టిపాటి సైదిరెడ్డి, వార్డ్ మెంబెర్స్ అందె రాజు,రామినేని నరేష్,వీరబాబు, కనకయ్య,మాజీ సర్పంచ్ బోగాలా వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబు,, గ్రామ పెద్దలు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, వెంకటేశ్వర్లు, నాగరాజు,రామయ్య, నాగయ్య, సునీత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రగడ శేఖర్, పెండెం మాధవి, అందె వినీత,ఆయా లింగమ్మ,గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్, తల్లి తండ్రులు, విద్యార్డులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసమే 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు

○ బోనకల్ మండల వ్యాప్తంగా విజయవంతంగా ముగిసిన గ్రామసభలు

○పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ







**ఖమ్మం/బోనకల్, ఏప్రిల్ 02, (జనంసాక్షి) :** బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు లో భాగంగా నిర్వహించిన గ్రామసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.×ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, ×పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. అదేవిధంగా బోనకల్ మండల వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభలలో మండల అధికారులు పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాలలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు , పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ,వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వజినేపల్లి గ్రామంలో గ్రామ సభ

**చింతలపాలెం(జనంసాక్షి)**

చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామంలో ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ సర్పంచ్ కొండపల్లి సుందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు.గ్రామ సభలో పలు రకాల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామిశెట్టి హరీష్,స్పెషల్ ఆఫీసర్ వినోద్,హోసింగ్ ఏఈ వినయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,నాయ కులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లపురాజుపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**నాంపల్లి,ఏప్రిల్ 02 (జనంసాక్షి)**

హనుమాన్ జయంతి సందర్భంగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హిందూవాహిని ఆధ్వర్యంలో భక్తి,శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఆంజనేయ స్వామి మూల విరాట్ కి పంచామృతాభిషేకం చేశారు, అనంతరం ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు పంపిణి చేశారు. అనంతరం డీజే హనుమాన్, శ్రీరాముని భక్తి పాటలతో మల్లపురాజుపల్లి పుర విధులలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# అర్హులైన ప్రతి ఒక్కరు లబ్దిపొందాలి

## ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ, ఏప్రిల్ 2 (జనం సాక్షి )**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు పొందే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామసభలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు, గత రెండు సంవత్సరాలుగా లబ్ధి పొందిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, తాసిల్దార్ దశరథ నాయక్, ఎస్సై యుగంధర్ గౌడ్, సంబంధిత అధికారులు, కార్యదర్శి,వార్డ్ మెంబర్లు , గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల ఆంజనేయ వేషధారణలతో ఆకట్టుకున్న శాంతినికేతన్ విద్యార్థులు

## ఆంజనేయ జయంతి సందర్భంగా కోలాటాలు, నృత్యాలతో ర్యాలీ

## విద్యార్థుల ప్రజ్ఞా పాటవాలను వెలికితీసే దిశగా పాఠశాల కృషి అభినందనీయం

## మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజిని శ్రీనివాస్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రజ్ఞా పాటవాలను వెలికితీసి నాణ్యమైన విద్యను అందించడం లో శాంతినికేతన్ పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ అన్నారు.ఆంజనేయ స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాల, క్రీడో ప్లే స్కూల్ విద్యార్థులు బాల ఆంజనేయస్వామి వేషధారణలో కోలాటాలు, నృత్య ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు నిర్మితమవుతుందని క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు ఆటలు, పాటల వంటి ఇతర రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుధా, కే లలిత, రవళి, సంధ్య, శారద, నవనీత, దివ్య, జ్యోతి, కేత రమ్య, అనూష, మాధవి, ఆఫ్రిన్, సౌమ్య, దీపికతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.





# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్




**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
కనీసం ఇల్లు కూడా లేని కటిక పేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. 99 రోజుల ప్రణాళిక గ్రామసభలలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని గురువారం 28, 30, 32 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు లేని వందలాది నిరుపేద కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఎంతో కాలంగా కిరాయి ఇళ్లలోనే జీవనం సాగిస్తున్న కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఈ సమస్యపై సిపిఐ పార్టీ తరఫున పలు మార్లు ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఈ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడిగా మంత్రి ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు విషయంపై సానుకూల నిర్ణయం తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు అంశంపై గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సభను ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి దండి శ్రీజ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడ కంటి చిన్న వెంకటరెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ ఆయా వార్డుల మున్సిపాలిటీ నాయకులు , సిపిఐ అధ్యక్ష- కార్యదర్శులు , యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నేడు కతోలిక సంఘం ఆధ్వర్యంలో

# భారీ సిలువ పాటుల ప్రదర్శన

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
స్థానిక నాయుడుపేట కరుణగిరిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా కతోలిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భారీ సిలువ పాటుల ప్రదర్శన ఉంటుందని కతోలిక బిషప్ సగిలి ప్రకాష్ అన్నారు.గురువారం బిషప్ హౌస్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు.. ప్రపంచానికి శాంతి సమాధానము కలగాలని తన త్యాగము ద్వారా ,శాంతి కరుణ ద్వారా దైవత్వాన్ని మానవ తత్వముగా మార్చుకొని మానవుల రక్షణ కోసము బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం యేసుప్రభు తపించారని అన్నారు. క్రమశిక్షణాయతముతో ప్రార్థన పరంగా జరిగే కార్యక్రమం కు, ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగము పోలీసు యంత్రాంగము సహకరించాలని, క్రైస్తవులు చేసే ఈ యొక్క ప్రార్థనలు మానవాళి రక్షణ కోసమే అని తెలిపారు.వీరితోపాటు మీడియా ఇంచార్జ్ ఫాదర్ గోవా శౌరయ్య ,ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఐజాక్ ,జాన్ మజ్ను చర్చి విచారణ గురువులు ఫాదర్ సురేష్ గిరి ప్రసాద్ నగర్ చర్చి విచారణ గురువులు ఫాదర్ జేసు రాజు బిషప్ సెక్రెటరీ ఫాదర్ విజయ్ సంఘస్తులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

# గ్రామ సభకు విశేష స్పందన

**వైరా జనంసాక్షి :**
వైరాలో 20 వ వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు జరిగిన గ్రామ సభ ను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరు కూడా వారి వారి సమస్యలను కౌన్సిలర్ విన్నవించుకోవడం జరిగింది ఇందులో ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,సి.సి. రోడ్లు ,డ్రైనేజి లు, కరెంటు సమస్యలు,వాటర్ ,పెన్షన్స్ ,కి సంబందించి ఎక్కువగా ఉన్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ ఆతీ.కాపా చంద్రకళ ఆతీ.మురళీకృష్ణ మాట్లాడుతూ 20వ వార్డ్ ప్రజలు పెట్టుకున్న అప్లికేషన్ అన్ని కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి ,వంకడోత్ బిక్యా ,గుగులోత్ రాము, కృష్ణ బాబు ,షేక్ రహీం,పృథ్వీ,ఖాజా ,హుస్సేన్ ,వంకడోత్ నాగేశ్వరరావు,ఇతర ముఖ్య నాయకులూ పాల్గొన్నార్ణు

# ఖమ్మంపాడులో ఘనంగా ప్రజాపాలన గ్రామసభ



**మధిర, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా గా చేపట్టినప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగామధిర మండలం ఖమ్మం పాడు గ్రామం లో గురువారం గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు అధ్యక్షతన గ్రామ సభను ఘనం గా నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం తో సభను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేత్రత్వం లోగత రెండు సంవత్సరాల మూడు నెలల లో ప్రభుత్వం చేపట్టిన వివిద సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల నివేదికను సభలో ప్రవేశ పెట్టారు.అనంతరం గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,చేయూత, పెన్షన్స్ ఎలక్ట్రిసిటీ,ఆరోగ్యం, పాఠశాల అభివృద్ధి, వివిధ గ్రామ అభి వృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది.ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే నూతన పథకాలను గురించి గ్రామ సభలో వివరించారు.కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ దొండపాటి ఉషారాణి,వార్డు మెంబర్స్,గ్రామ పంచాయితీ సెక్రెటరీ తాల్లూరి అర్చనగ్రామ స్పెషల్ ఆఫీసర్ చింతమాల సుష్మ,ఉఖూ శ్రీనివాస్ హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ంఔఓ భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అంగన్ వాడి టీచర్ ముప్వా పద్మజ ఆశా వర్కర్లు, వివిధ డిపార్ట్మెంట్అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా పాలన గ్రామసభల్లో సమస్యల వెల్లువ

**చంద్రుగొండ,ఏప్రిల్ 2( జనంసాక్షి ):**
గ్రామ సభల్లో ప్రజల నుంచి సమస్యలు వెల్లువెత్తాయి. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని అన్ని పంచాయతీలు గ్రామ సభలు నిర్వహించగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున సమస్యలు వెల్లువెత్తాయి. ప్రధానంగా పలు గ్రామాల్లో ఇప్పటికీ ఉచిత కరెంటు వివిధ కారణాల చేత రావడంలేదని రూ 500 కే గ్యాస్ సిలిండర్ అని చెబుతున్నా అవి బ్యాంకులో జమ అవ్వటం లేదని, గ్రామాలలో విద్యుత్ స్తంభాల ఆవశ్యకతను తెలియజేస్తూ సమస్యలను అధికారుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. చంద్రుగొండలో ఏర్పాటుచేసిన గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అందేలాగా చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.చంద్రుగొండ పంచాయతీలో సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంఈఓ సూరయ్య ఎస్సై శివరామకృష్ణ ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోతు భోజన నాయక తుమ్మలపల్లి సురేష్ సారేపల్లి శేఖర్ గార్లపాటి రామనాథం వారాధి సత్యనారాయణ చిన్నంశెట్టి మహేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు శిక్షణా కేంద్రంలోకి విద్యుత్ డీఈ కార్యాలయం

✧ శాఖపరమైన పనులు ప్రారంభించిన డీఈ

✧ ఎమ్మెల్యే కృషితో ప్రభుత్వ భవనం కేటాయింపు



**వైరా ఏప్రిల్ 2 జనంసాక్షి**
వైరా గత 8 సంవత్సరాలుగా ప్రైవేటు భవనంలో కొనసాగు తున్న వైరా విద్యుత్ డీఈ కార్యాలయానికి ప్రభుత్వ భవనంలోకి మార్చేందుకు తాత్కాలిక ఉపశమనం లభించింది. గత రెండు రోజుల క్రితం ప్రైవేటు భవనం నుంచి వైరా లోని ప్రభుత్వ భవనంలోకి ఈ కార్యాలయాన్ని తరలించారు. వైరాలోని పాత కూరగాయల మార్కెట్ రోడ్డులో నూకల వాసు భవనంలో గత 8 సంవత్సరాలుగా వైరా విద్యుత్ శాఖ డీఈ కార్యాలయాన్ని అద్దెకు నిర్వహిస్తున్నారు. అయితే ప్రభుత్వ అధికారులు పనిచేసే ప్రతి కార్యాలయం ప్రభుత్వ కార్యాలయంగా ఉండాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ నిర్ణయం లో భాగంగా వైరాలో ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్న విద్యుత్ డీఈ కార్యాలయాన్ని ప్రభుత్వ కార్యాలయంలోకి మార్చాలని వైరా డీఈ యల్లంపల్లి రమేష్ కుమార్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వ్యక్తిగతంగా జిల్లా కలెక్టర్ ను కలిసి వైరాలోని నియోజకవర్గ స్థాయి రైతు శిక్షణా కేంద్రంలో వైరా విద్యుత్ డీఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వినతితో రైతు శిక్షణా కేంద్రంలోని మొదటి అంతస్తును కలెక్టర్ విద్యుత్ డీఈ కార్యాలయంను తాత్కాలికంగా నిర్వహించేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పటికే గత రెండు రోజులుగా డీఈ యల్లంపల్లి రమేష్ కుమార్ తన కార్యాలయాన్ని రైతు శిక్షణా కేంద్రంకు మార్చి విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డీఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు డీఈ కార్యాలయం మార్చిన విషయాన్ని గమనించాలని కోరారు. యధావిధిగా రైతు శిక్షణ కేంద్రంలో డీఈ కార్యాలయ పనులను నిర్వహిస్తూ, విద్యుత్ వినియోగదారులకు సేవలు అందిస్తామని చెప్పారు. తమకు ప్రభుత్వ భవనాన్ని కేటాయించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు డీఈ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



**మధిర, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పట్టణ యువ వ్యాపారవేత్తలు రంగా రాఘవ్ అనూష దంపతులు పేర్కొన్నారు. గురువారం మధిర సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని నూతన దంపతులైన ×రంగా రాఘవ్ అనూష× ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం ప్రతి గురువారం సాయిబాబా ఆలయంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రంగా రాజీవ్ ప్రత్యూష దంపతులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.